601) ఆహిరి

ప॥ పారకుమీ వో మనసా పంతము విడువకుమీ మనసా।
పారిన నీవే బడగయ్యేదవు చేరువ నాడే చెప్పెవె మనసా॥

చ॥ చింతించకుమీ శివునివిరిచే చిక్కువడకుమీ వో మనసా।
కంతు వారకము వయసు బ్రాయములు కావటికుండలు వో మనసా।
యెంత మేలూ గీడేకాలము ఎప్పుడు నుండదు వో మనసా।
సంతరించుకో వానిని మనసున సంతోషముగా వో మనసా॥

చ॥ ఎన్నికలే తలపోయకుమీ యేమరకుండుమి వో మనసా।
కన్న విన్న వారిలో నెప్పుడూ కాకపడుకుమీ వో మనసా।
పున్నమ మాసలు పుడమిలో బదుకులు పోయివచ్చేవి వో మనసా।
మిన్నో నేలని మన్న దినములో మీదు చూడకుమి వో మనసా।

చ॥ కన్నుల సంగాతము సేయకుమీ కళవళించకుమి వో మనసా।
వన్నెలమాటలు చెవుల బెట్టక వాసి విడువకము వో మనసా।
మున్నిటి సురలు బ్రహ్మాదులకైనను ముక్తిసాధనము వో మనసా।
వెన్నుని వేంకటగిరిపతి దలచుము వేసారకుమీ వో మనసా।